# 5. భైరవుడు



## పాఠం

అనగనగా ఒక రాజు. ఆయన పేరు సుధాముడు. ఆ రాజు చాలా బలవంతుడు. పొరుగు రాజులకు అతడంటే చాలా భయం. తనను ఢీకొనేవాడెవడూ లేడనుకునేవాడు. ఈ భూమండలానికి




నేనే రాజును అనుకునేవాడు. ఒకరోజు సుధాముడు అడవికి వేటకు పోయాడు. ఎలుగుబంటితో భీకరంగా పోరాడాడు. పోరులో అతని కంఠానికి బలమైన గాయమయింది.

తన గాయం నయంచేసినవారికి బహుమతి ఇస్తానని రాజు దండోరా వేయించాడు.

ఆ దండోరాను భైరవుడు అనే యువకుడు విన్నాడు. రాజును కాపాడాలనుకొని బయలుదేరాడు. కొండకోనలు తిరిగాడు. శిఖామణి అనే మునిని కలిశాడు. ఆయన 'సుగంధ మూలిక' ఒకటి ఇచ్చాడు. భైరవుడు దానిని తీసుకొని రాజును చేరాడు. గాయం నయంచేశాడు.

సుధాముడు సంతోషించాడు. భైరవుడికి బహుమతిని ఇచ్చాడు.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## వినండి - మాట్లాడండి

(అ) 'భైరవుడు' కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) ఎలుగుబంటి అడవిలో ఉంటుంది కదా! అడవిలో ఉండే మరికొన్ని జంతువుల పేర్లు చెప్పండి.

(ఇ) శిఖామణి అనే ముని సుగంధమూలికను ఇవ్వకపోతే ఏమి జరిగేది?

(ఈ) భైరవుడి స్థానంలో నీవే ఉంటే ఏం చేసేవాడివి?



## చదవండి

(అ) పాఠంలోని మనుషుల పేర్లను గుర్తించి '◯' చుట్టండి. ఆ పదాలను చదవండి.

(ఆ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదవండి.


| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | భీముడు - బీరువా | | 6. | ధూళి - | దూది |
| 2. | భోజనం - బోరుబావి | | 7. | ఖాళీ - | కాళి |
| 3. | ఘూమి - బూర | | 8. | ఢాకా - | డాబా |
| 4. | ఘోరము - గోరు | | 9. | ధార - | దారం |
| 5. | రఘు - రంగు | | 10. | ఫలం - | పలక |

(ఇ) కింది పేర్లను చదవండి. అందులో మీ స్నేహితులపేర్లు ఉన్నాయేమో చూడండి. గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| 1. భీమయ్య | 6. రోజీ | 11. ఖాజావలి | 16. భూమిక |
| 2. భీమారావు | 7. సింధు | 12. ధరణి | 17. రఫీ |
| 3. భూషణం | 8. సింధూజ | 13. సుధారాణి | 18. సుభాని |
| 4. రఘు | 9. భారతి | 14. ఊథరు | 19. భవాని |
| 5. భానుమతి | 10. ఖాశిం | 15. నీలకంఠ | 20. నాగఫణి |

(ఈ) కింది వాక్యాలు చదవండి. ఖ, ఛ, ఠ, ఘ, భ లతో ఉన్న పదాలకు '◯' చుట్టండి.

1. శంకరుడు శంఖం ఊదాడు.
2. నెమలి పింఛం అందంగా ఉంటుంది.
3. కమఠం అంటే తాబేలు
4. ఆకాశంలో మేఘం ఉంది.
5. శీను భైరవుడి కథ చదివాడు.



©SCERT not to be republished

(ఉ) కింది పేరా చదవండి. 'భ' గుణింతం ఉన్న పదాలకు '◯' చుట్టండి.

భారతదేశం విశాలమైనది. ఇది ఆసియా ఖండంలో ఉంది. భరతుడు అనే రాజు ఈ దేశాన్ని పాలించాడు. అందువల్ల మన దేశానికి భారతదేశం అని పేరు వచ్చింది. మన భూమి వేదభూమి.

(ఊ) కింది వాక్యాలు చదవండి. పదంలో కింద గీత గీసిన అక్షరం సరిచేసి రాయండి.

1. సుధముడు వేటకు పోయాడు. ____________________
2. భరవుడు సింధూర మూలికకోసం వెతికాడు. ____________________
3. సుధాముని కంఠనికి గాయమయింది. ____________________
4. శిఖమణి ఒక ముని. ____________________
5. రాజు ఎలుగుబంటితో బీకరంగా పోరాడాడు. ____________________

(ఎ) కింది గడులలోని అక్షరాలను కలపండి. పదాలు రాయండి - చదవండి.

| | | |
|---|---|---|
| భా | ష | ఉదా: భాష |
| | మ | ____________ |
| | గం | ____________ |
| | రతం | ____________ |
| | రవి | ____________ |

| | | |
|---|---|---|
| భూ | మి | ఉదా: భూమి |
| | తం | ____________ |
| | దేవి | ____________ |
| | గోళం | ____________ |
| | షణం | ____________ |

© SCERT not to be republished

(ఏ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా ఒప్పో, తప్పో చెప్పండి.

1. రాజు భైరవుడికి బహుమతి ఇచ్చాడు.
2. భైరవుడు ఎలుగుబంటితో భీకరంగా పోరాడాడు.
3. శిఖామణి సుధాముడికి సుగంధమూలికను ఇచ్చాడు.
4. పొరుగు రాజులకు సుధాముడంటే చాలా భయం.
5. సుధాముడు దండోరా వేయించాడు.





## రాయండి

**(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | | | | | | | | | | | | |
| ఘ | | | | | | | | | | | | |
| ఛ | | | | | | | | | | | | |
| ఝ | | | | | | | | | | | | |
| ఠ | | | | | | | | | | | | |
| ఢ | | | | | | | | | | | | |
| థ | | | | | | | | | | | | |
| ధ | | | | | | | | | | | | |
| ఫ | | | | | | | | | | | | |
| భ | | | | | | | | | | | | |

© SCERT not to be republished

**(ఆ) గళ్లలో ఉన్న పదాలు గుర్తించండి. రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| భీ | ఢం | భా | ర | తం |
| ము | కా | ర | ఘో | న |
| డు | భ | తి | రం | వ |
| ట | యం | భో | జ | నం |
| భూ | ష | ణం | వ | మ |

ఉదా: ఢంకా

______________

______________

______________

______________

______________

**(ఇ) కింది ఆధారాలను చదివి గళ్లను పూరించండి.**

ఆధారాలు:

1. పలకపై దీనితో రాస్తారు.
2. నలుపు రంగు పక్షి
3. కుక్కను దేనితో కడతారు.
4. నాలుకతో దీనిని తెలుసుకుంటాం.
5. బకాసురుని చంపిన బలశాలి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | | | బ | | |
| 2 | | | కా | | |
| 3 | | | సు | | |
| 4 | | | రు | | |
| 5 | | | డు | | |



**(ఈ) కింది పదాలు చదవండి. చూడకుండా రాయండి.**

| | | |
|---|---|---|
| భారతదేశం | సుధాముడు | భోజనం |
| శంఖం | భైరవుడు | రఘుపతి |

**(ఉ) సుధాముడి గురించి రెండు మూడు వాక్యాలు రాయండి.**

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

© SCERT not to be republished